**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

M.B.BHAVAN, 1-1-60/2,RTC X ROADS, HYDERABAD-20

☎ 040-27665011, 27665012, Fax: 040- 27601001

E-mail: email@cpimap.com

తేది: 24.11.2011.

**శ్రీ ఎన్‌. కిరణ్‌కుమార్‌రెడ్డి గారు,**

గౌరవ ముఖ్యమంత్రి,

ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వం,

హైదరాబాద్‌.

**విషయం: ఆంధ్రప్రదేశ్‌ భూ లైసెన్స్‌ సాగుదారుల బిల్లు -2011ను అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టుట గురించి -**

ఆర్యా !

రాష్ట్రంలోని కౌలుదార్ల రక్షణ కోసం 08.06.2011వ తేదీన ఆంధ్రప్రదేశ్‌ భూ లైసెన్స్‌ సాగుదారుల ఆర్డినెన్స్‌ -2011 ను రాష్ట్ర గవర్నర్‌ జారీ చేశారు. ఆర్డినెన్స్‌ కాలపరిమితి ఆరు మాసాలే అయినందున డిశంబర్‌ 8తో ఆర్డినెన్స్‌ కాలపరిమితి ముగుస్తుంది. మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు నం.7గా ప్రవేశపెట్టి ఆమోదించలేదు. అందువల్ల డిసెంబర్‌ 1వ తేదీనుండి జరుగబోయే శాసనసభ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి చట్టం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది కౌలుదార్లు వున్నారు. ఇప్పటివరకు సుమారు 6 లక్షల మంది కౌలురైతులకు మాత్రమే రుణఅర్హత కార్డులు ప్రభుత్వం మంజూరు చేసింది. ఆర్డినెన్స్‌ చట్టం కానట్లయితే మంజూరు చేసిన 6 లక్షల మంది కౌలురైతుల రుణ గుర్తింపు కార్డులకు విలువ లేకుండా పోతుంది. కౌలుదార్లకు బ్యాంకుల ద్వారా రుణాలు, ఇన్‌ఫుట్‌ సబ్సిడీలు, పంటల నష్టపరిహారం, బీమా పరిహారాలు అందడానికి ఆటంకం కల్గుతుంది.

కౌలురైతుల సుదీర్ఘ పోరాటం ఫలితంగా వచ్చిన ఈ బిల్లును చట్టం చేయాల్సిన అవసరం వున్నది. కావున రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టి డిశంబర్‌ 8లోగా చట్టం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇట్లు

**(బి.వి. రాఘవులు)**

రాష్ట్ర కార్యదర్శి